## 2021 జనవరి నుండి డిసెంబర్ వరకు

17. 09-02-2021 : ప్రముఖ హేతువాది రావిపూడి వెంకటాద్రి 100 వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఇంకొల్లు లో జరిగిన సమావేశానికి, మా. వి. వే. నాయకులు సాంబశివ రావు, తుమ్మా భాస్కర్, న్యాయమూర్తి కె.సుదర్శన్, ఎం ఎస్. ఎస్. మూర్తి, చెన్న కేశవులు, గూడ నరసింహ రావు పాల్గొని అభినందించారు.

18. 04-02-2021: జనవరి 24 న మదనపల్లి లో మూఢ నమ్మకాలతో తమ ప్రాణాలను తామే బలిచేసుకున్న యువతుల ఉదంతం పై స్పందించి, మూఢనమ్మకాల చట్ట సాధన సమితిఏర్పాటుచేసిన బస్సు చైతన్య యాత్రలో మావివే. నాయకులు తుమ్మ భాస్కర్, డి. హనుమంత రావు,రొం టాల బుచ్చయ్య, శ్యామ్,జాలా మోహన్, దాసరి ప్రసాద్, నాగరాజు , బి. సాంబశివ రావు పాల్గొన్నారు.

19. 25,26,27-02-2021: చిత్తూర్ జిల్లా చౌడేపల్లి,పూడిపాతాల, పుంగనూరు,గూడూరుపల్లి,ఈదిగపల్లి లలో మూఢనమ్మకాల వ్యతిరేక ప్రచార యాత్ర జరిగినది. నాస్తిక వెంకన్న కళా బృందం రొంటాల బుచ్చయ్య నాయకత్వంలో పాల్గొన్నారు

20. 28-02-2021: మా. వి. వే. మిత్రుడు, లోకసత్తా నాయకుడు నారెడ్ల శ్రీనివాస్ మృతి సంతాపం తెలిపే సభ హుజూరాబాద్ లో జరిగినది. మా. వి. వే నాయకులు రొం టాల బుచ్చయ్య ,శ్యామ్ లు పాల్గొన్నారు.

21. 04-04-2021: మా. వి. వే. గ్రేటర్ హైదరాబాద్ నాయకులు బి. రాజేశ్వరి,తుమ్మా భాస్కర్,పృధ్వీ రాజ్,తుమ్మా ప్రసాద్, పి. అనంతరామయ్య , పి. భాస్కర్ లు రెండవసారి కరోనా వైరస్ విజృంభన పట్ల , మాస్క్ ధారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ హైదరాబాద్ లోని చింతకుంట (ఎల్. బి. నగర్) వద్ద కార్యక్రమం నిర్వహించారు.

22. 23-06-2021: ప్రపంచ మానవ వాద దినోత్సవం వెబినార్ ద్వారా నిర్వహించటం జరిగినది

23. 20-08-2021 " తెలంగాణ రాష్ట్ర అమానవీయ,మూఢాచారాల మరియు బాణామతి నిరోధక చట్టం" ముసాయిదా ప్రతిని తెలంగాణ రాష్ట్ర మానవహక్కులకమిషన్ చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య గారు ఆవిష్కరించారు. మా. వి. వే. నుండి సాంబశివ రావు ,మాట్లాడగా,హైదరాబాద్ కమిటీ నేతలు బి. రాజేశ్వరి,పృధ్వీ, తుమ్మా భాస్కర్ పాల్గొన్నారు

24. 19-09-2021:సంగారెడ్డి జిల్లా కాసాల లో అఖిలభారత సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర 9 వ మహాసభలుజరిగాయి. మా. వి. వే. నుండి సాంబశివ రావు హాజరై ప్రసంగించారు. హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు పి. జంగయ్య, హ్యూమనిస్ట్ యూత్ కన్వీనర్ పృధ్వీరాజ్ లు పాల్గొన్నారు

25. 30-10-2021: జిల్లా న్యాయమూర్తి పదవి నుండి తెలంగాణ హైకోర్ట్ లో న్యాయ మూర్తిగా పదోన్నతిని పొందిన మానవవాద న్యాయమూర్తి, జస్టిస్ డాక్టర్ రాధారాణి గారికి జరిగిన పౌర సన్మానం లో మానవ వికాస వేదిక నుండి పలువురు పాల్గొన్నారు. సాంబశివ రావు,తుమ్మా భాస్కర్ లు రాధారాణి గారి ప్రతిభ ను ప్రశంసిస్తూ మాట్లాడారు

26. 19,20,21,-11-2021:బాటసింగారం లో మేజిక్ శిక్షణా తరగతులు మా. వి. వే. నిర్వహణ లో జరిగాయి. టి. రమేష్, ఐ. చంద్రయ్య లు శిక్షకులు గా ఉన్నారు. మా. వి. వే నుండి జాలా మోహన్, నాగరాజు, చంద్రమౌళి,బోగం రమేష్,గూడ నరసింహా రావు,రొంటాల బుచ్చయ్య లు శిక్షణపొందారు

27. 11,12-12-2021:మా. వి. వే. రెండురోజుల అధ్యయన తరగతులు రంగారెడ్డి జిల్లా బాట సింగారం లో జరిగాయి. బి. సాంబశివ రావు,ఎం. ఎస్. ఎస్. మూర్తి, స్వరాజ్యలక్ష్మి,తుమ్మా భాస్కర్ ,డాక్టర్ ఏ. రఘుకుమార్,టి. రమేష్,డి. హనుమంత రావు,డాక్టర్ కె. బాబూరావ్ ,ఇసనాక మురళీధర్,రొం టాల బుచ్చయ్య వక్తలు గాఉన్నారు.